మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 3.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+10+4 Pages: 10+10+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 359 ‖ వెల (Price) రూ.6.50 | అష్టమి

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మంగళవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-48. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 9-57 వరకు. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 12-59 వరకు. వర్జ్యం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-19 వరకు. రాహుకాలం: పగలు 3-30 నుంచి సాయంత్రం 5-08 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-08 నుంచి రాత్రి 11-52 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-01 నుంచి రాత్రి 7-45 వరకు.

## నీట్ పీజీ పరీక్ష వాయిదా



వెల్లడించిన ఎన్‌బీఈఎంఎస్

త్వరలోనే కొత్త తేదీ ప్రకటన

సుప్రీంకోర్టు తీర్పు మేరకు

సింగిల్ షిఫ్ట్‌లోనే ఎగ్జామ్

› 4

## అమెరికా వీసా కోసం ఏడాదికి పైగానే నిరీక్షణ




విద్యార్థులే కాదు, వ్యాపార, పర్యాటక, ఇతర రంగాల వారికీ తప్పని పరిస్థితి

రీషెడ్యూలింగ్ కఠినతరం

› 4




రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, వేదికపై శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, ఎమ్మెల్యేలు వివేకానంద, సునీతాలక్ష్మారెడ్డి తదితరులు

మిస్ ఇంగ్లండ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి సన్నిహితుడైన ఓ ఎంపీ, కార్పొరేషన్ చైర్మన్, ఓ ఐఏఎస్ ఆఫీసర్ అనుచితంగా ప్రవర్తించినట్టు వార్తలు వస్తున్నయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సీసీ ఫుటేజీని బయటపెట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. వినూత్న పథకాలతో తెలంగాణను కేసీఆర్ ప్రపంచపటంలో నిలిపితే.. రేవంత్ సర్కారు మాత్రం అందాల పోటీల పేరిట తలవంపులు తెచ్చింది.

రాష్ట్రం అప్పుల కుప్పయిందని చెప్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మరి అందాల పోటీలకు పైసలెక్కడి నుంచి తెచ్చిండ్రు? పథకాలకు పైసల్లేవని చెప్తున్న ఆయన.. తన భూములకు ఆరు లేన్ల రోడ్ల కోసం బడాబడా కాంట్రాక్టర్లకు రూ.12000 కోట్లు ఎట్ల ఇచ్చిండ్రు? యంగ్ ఇండియా స్కూళ్లకు మొదట రూ.80 కోట్లన్నరు. తర్వాత రూ. 130 కోట్లన్నరు. ఇప్పుడు రూ.200 కోట్లు ఎట్ల ఖర్చుపెడుతున్నరు.?

కేసీఆర్ అంటే అభివృద్ధి.. రేవంత్‌రెడ్డి అంటే అబద్ధాలు. ఆడబిడ్డలకు వడ్డీలేని రుణాలను.. అన్నదాతకు రుణమాఫీని ఎగ్గొట్టి, రైతుబంధు ఎత్తేసి, రైతు బీమాను అటకెక్కించి ముఖ్యమంత్రి మోసం చేసిండు. కేసీఆర్ సర్కారు చేసిన మంచి పనులపై ఏడాదిన్నర పాలనలో కమిషన్లు.. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకోవడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీలేదు.

-మాజీమంత్రి, హరీశ్

# బీజేపీతో పొత్తు ప్రశ్నే లేదు

## 100 సీట్లు గెలుస్తం.. మళ్లీ అధికారంలోకి వస్తం

- కేసీఆర్ అంటే అభివృద్ధి.. రేవంత్ అంటే అబద్ధాలు
- పనులపై కమిషన్లు.. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు
- ఏడాదిన్నరలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఇదే!
- త్యాగాలకు పేరు కేసీఆర్.. ద్రోహాలకు కేరాఫ్ రేవంత్
- పదవిని కాపాడుకొనేందుకు బీజేపీతో కుమ్మక్కు
- బీఆర్ఎస్ రజతోత్సవాల వేళ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం అద్భుతం: హరీశ్‌రావు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**పతాకాన్ని ఆవిష్కరించిన మధుసూదనాచారి**

*ఈ రోజు సీఎం రేవంత్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొనేందుకు కారణం కేసీఆర్ కాదా? కేసీఆర్ లేకుంటే, గులాబీ జెండా పుట్టి ఉండకుంటే స్వరాష్ట్రం సిద్ధించేదా? మీ గుండెల మీద చెయ్యేసుకొని చెప్పండి. సాధించిన రాష్ట్రాన్ని సుసంపన్నం చేసింది కేసీఆరే.. ధాన్యపు రాశులనే కాదు.. ఏటా 10 వేల మంది డాక్టర్లను సైతం ఉత్పత్తి చేసిన ఘనత ఆయనకే దక్కింది.*

*-హరీశ్‌రావు*

హైదరాబాద్, జూన్ 2(నమస్తే తెలంగాణ): 'వచ్చే ఎన్నికల్లోగానీ, భవిష్యత్తులోగానీ భారతీయ జనతాపార్టీ(బీజేపీ)తో ఎట్టి పరిస్థితుల్లో పొత్తు పెట్టుకోబోం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఒంటరిగా పోటీ చేసి 100 సీట్లతో అధికారంలోకి వస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే సత్తా చాటుతాం' అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. 'కొందరు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దు. ఆందోళనకు గురి కావద్దు' అని పార్టీ శ్రేణులకు, తెలంగాణ ప్రజలకు సూచించారు. తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని, కేసీఆర్ పేరు ఉంటదని స్పష్టం › 2వ పేజీలో



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగరేస్తున్న మధుసూదనాచారి



పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# జై తెలంగాణ అనని రేవంత్

## అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీల ప్రస్తావనే లేదు

**కవులు, కళాకారులకు నగదు బహుమతి**

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): స్వరాష్ట్ర ఆకాంక్షతో నాలుగు కోట్ల ప్రజలు పిడికెలెత్తి గళమెత్తిన 'జై తెలంగాణ' నినాదంతో.. ప్రజలంతా ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ప్రజలందరిలో పెనవేసుకున్న భావోద్వేగం 'జై తెలంగాణ' నినాదం. కానీ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ప్రభుత్వం నిర్వహించిన వేడుకల్లో ప్రసంగించిన సీఎం రేవంత్‌రెడ్డి 'జై తెలంగాణ' అనకపోవడం మరోసారి చర్చనీయాంశమైంది. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన తెలంగాణ అమరవీరులకు, సోనియాగాంధీకి కృతజ్ఞతలు అంటూ ప్రసంగాన్ని › 2వ పేజీలో

# జీబీ లింక్‌పై ఏపీ దూకుడు

## గోదావరి జలాల మళ్లింపునకు భారీ స్కెచ్



### నిబంధనలకు విరుద్ధంగా 81 వేల కోట్లతో ప్రాజెక్టు

- కేంద్ర ఆర్థిక శాఖకు ప్రత్యేకంగా ప్రజెంటేషన్
- ఆర్థికసాయం అందించాలని ఇప్పటికే వినతి
- సానుకూలంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు
- తెలంగాణ జల హక్కులకు తీరని ముప్పు

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): పోలవరం-బనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రానికి విన్నవించిన ఏపీ.. తాజాగా మరోసారి పూర్తి వివరాలను కేంద్రానికి నివేదించింది. పోలవరం నుంచి బనకచర్లకు రోజూ 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల వరద జలాలను తరలించేందుకు రూ.81 వేల కోట్లతో జీబీ లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఏపీ సిద్ధమైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖకు, జల్‌శక్తి శాఖకు విన్నవించారు. గత నెల జరిగిన భేటీల్లోనూ ప్రధానికి, ఆర్థిక మంత్రికి వివరించడంతో వారు సానుకూలత వ్యక్తం చేశారు. అయితే ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి వివరాలను అందజేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సూచించడంతో ఆ వివరాలను సమర్పించేందుకు ఏపీ సిద్ధమైంది. అందులో భాగంగా ఈ ప్రాజెక్టుపై సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్‌కు ప్రజెంటేషన్ ఇచ్చింది. ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు వివరించారు. జీబీ లింక్ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు ఒనగూరే లాభ నష్టాలను వివరించారు. కానీ, ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర ముప్పు ఏర్పడనున్నది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించి ఏపీ ప్రాజెక్టును చేపడుతున్నదని, తద్వారా తెలంగాణ జలహక్కులకు తీరని నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అయినప్పటికీ తెలంగాణ అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా దూకుడుగా ముందుకు సాగుతున్న ఏపీకి కేంద్రం మద్దతు ఇస్తున్నది.

# ఆర్బీఐ నుంచి 1500 కోట్ల రుణం

**ఈ-వేలం ద్వారా ప్రభుత్వం సేకరణ**

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : రిజర్వు బ్యాంకు నుంచి రేవంత్ సర్కారు మరో రూ.1500 కోట్ల రుణం తీసుకోనున్నది. 19 ఏండ్ల కాలానికి రూ.800 కోట్లు, 20 ఏండ్ల కాలానికి రూ.700 కోట్ల బాండ్లను వేలానికి పెట్టింది. ఆర్బీఐ మంగళవారం నిర్వహించే ఈ-వేలం ద్వారా రూ.1500 కోట్లు సేకరించనున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.14 వేల కోట్ల రుణ సమీకరణ కోసం ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపింది. ఏప్రిల్‌లో మూడు దఫాల్లో రూ.4,400 కోట్లు, మేలో రెండు దఫాల్లో రూ.4,500 కోట్ల అప్పు తీసుకున్నది. ఈ ఆర్థిక సంవత్సరం మార్కెట్ రుణాల కింద రూ.64,539 కోట్లు సమీకరిస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నది. ఆర్బీఐ నుంచే రెండు నెలల్లో సుమారు రూ.9 వేల కోట్ల రుణం తీసుకున్నది.



జగిత్యాలలో రేషన్ బియ్యం కోసం సంచులను లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

# మూడు నెలల బియ్యం.. ఆరుసార్లు తూకం

## ఆరుసార్లు థంబ్ పెడుతున్న ఒక్కో లబ్ధిదారు

- సన్న బియ్యానికి సర్వ(ర్)ం కష్టాలు
- ఒక్కో కార్డుకు 30 నిమిషాల సమయం
- కేంద్ర, రాష్ట్ర సర్కారులవి వేర్వేరు స్లిప్పులు
- రేషన్ దుకాణాల ఎదుట జనం బారులు
- గంటల తరబడి వేచిచూస్తూ అసహనం
- పౌరసరఫరాల సంస్థ తీరుతో ఇబ్బందులు

పెద్దఅంబర్‌పేట, జూన్ 2: రేషన్ దుకాణాల పేరెత్తితో జనం విసిగిపోతున్నారు. సన్న బియ్యం కోసం గంటల తరబడి నిలబెడుతున్నారని మండిపడుతున్నారు. తెల్లవారగానే.. సంచులు పట్టుకుని బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొన్నదని భగ్గుమంటున్నారు. పనులు మానుకుని బియ్యం కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయని అసహనం వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగా రేషన్ దుకాణాల వద్ద బియ్యం తీసుకునేందుకు అరగంట వరకు పట్టేదని, ఇప్పుడు › 2వ పేజీలో


